# తెల్ల నల్లి

అవి నిజంగా రామనాథానికి దుర్దినాలు.

అప్పులు అందరూ చేస్తారుగాని, రామనాథం తాను తీసుకున్న అప్పులకి వడ్డీలు కట్టడానికి అప్పులు చేస్తున్నాడు. వచ్చే జీతానికీ, అవుతున్న ఖర్చులకీ సంబంధం లేకపోవడంతో భయంభయంగా రోజులు గడుపుతున్నాడు అతను.

అతనికి పరీక్ష పెట్టినట్లుగా ఆ నెల ఆఖరవై రెండవ తారీకున వచ్చిపడ్డారు బంధువులు. ఒకళ్ళుగాదు యిద్దరుగాదు, నలుగురు. అసలే యింట్లో సరుకులు నిండుకున్నాయి. ఒకటో తారీకు కోసం ఎదురుచూస్తున్న సమయంలో వచ్చిన బంధువర్గాన్ని చూపి ఏంచెయ్యాలా అని రామనాథం, అతని భార్యా సతమతమయిపోయారు.

ఇంతలో రామనాథానికి ఒక చిన్న ఆలోచన వచ్చింది. "సుశీలా! నీ వాచీ బాగుచేయించా లన్నావుగా, యిలా తే" అన్నాడు.

"ఇప్పుడెందుకండీ! నెలాఖరులో డబ్బు లేకుండా వుండే ఈ వాచి రిపేరు ఎందుకు? తర్వాత యివ్వవచ్చు" అంది సుశీల.

"అది కాదోయ్! ఇప్పుడిస్తే మళ్ళా ఒకటవ తారీకుకి తిరిగి యిస్తాడు" అంటూ రామనాథం ఆ వాచీ తీసుకుని బయలుదేరాడు.

అతను వెళ్ళినది వాచీ రిపేరుషాపుకి కాదు. మార్వాడీ వీధికి. ఆ వీధిలో ఎక్కువమంది మార్వాడీలు వున్నారు. వస్తువులను తాకట్టుగా వుంచుకుని డబ్బు అప్పు యివ్వడం వాళ్ళ వృత్తి. కాదు వ్యాపారం.

ఇలాంటి పని అలవాటులేని రామనాథం భయంగానే ఒక మార్వాడీ కొట్టు ముందు నిలుచున్నాడు.

ఇతని వాలకం కనిపెట్టి "ఏమిసార్! డబ్బు కావాలా? రండి" అంటూ ఆహ్వానించాడు మార్వాడీ

"అవును" అంటూ అక్కడున్న కుర్చీలో కూలబడ్డాడు రామనాథం. తెల్లటి దుప్పటి పరిచిన పరుపుమీద కూర్చున్నాడు మార్వాడీ. మనిషి మహాతెల్లగా వున్నాడు అతని మెడలో బంగారుగొలుసు మెరుస్తోంది. ఒక ప్రక్కన పెద్ద యినప్పెట్టె. మరో ప్రక్కన త్రాసు వుంది.

"ఏం తెచ్చారు?" అన్నాడు.

జేబులోంచి వాచి తీసియిచ్చాడు రామనాథం.

**శాంతామూర్తి**

"ఎంత కావాలి?" అన్నాడు మార్వాడీ మళ్ళా

"ఎభై రూపాయలు కావాలి."

కాసేపు వాచీని పరీక్షగా చూసి వరుపు మీదకి అటు వైపుకి వంగి బీరువాలోంచి డబ్బుతీసి రు. 43-75 రామనాధం చేతిలో పెట్టాడు అతను.

"ఆశ్చర్యపోతూ "యిదేమిటి?" అన్నాడు రామనాధం.

"అవునండీ! వందకి నెలకి పన్నెం డున్నర వడ్డీ. అంచేత 50కి 6-25. అది తగ్గించి మిగిలింది యిచ్చేను" అన్నాడు మార్వాడీ తెల్లగా నవ్వుతూ.

'ఓరి దుర్మార్గుడా' అని మనసులో అను కుని, అన్యాయం అని పైకి అనబోయి అవసరం తనది కాబట్టి ఆ డబ్బు రసీదు తీసుకుని బయటపడ్డాడు రామనాధం.

ఇంటికి వచ్చిన బంధువులు చిత్రమైన వాళ్ళు. 'హైదరాబాద్‌లో టాక్సీ ఎక్కి చార్మినారు చూడడానికి వెళ్ళాం తెలుసా' అనీ, అక్కడ ఆటోరిక్షాలు తెగ తిరు గుతూ వుంటాయి. రెండు ఆటోరిక్షాల్లో వెళ్ళి గోల్కొండ చూశాం' అనీ వున్న దానికి రెండింతలు తమ ఊరివాళ్ళకి చెప్పడంకోసం ఎంతో హడావిడిగా తిరి గారు వాళ్ళు. వాళ్ళ గొప్పలు దేముడెరుగు కాని మధ్యలో రామనాధంపని కీచుమంది.

వాళ్ళ ధర్మమా అని వచ్చిన చుట్టాలు 26 తారీకు సాయంత్రం రైలెక్కాడు. 27వ తారీకునాడు సాయంత్రం...

మామూలుగానే యింటికి వచ్చాడు రామనాధం. ఇంట్లో ఎలావున్నా ఒంట్లో ఎలావున్నా కూడా తను ఆఫీసునుంచి రాగానే చిరునవ్వుతో ఎదురువచ్చే శ్రీమతి కనిపించలేదు.

కారణం ఏమిటా అనుకుంటూ లోప లికి వెడితే పాప పడుకున్న మంచం ప్రక్కన కూర్చొని వుంది సుశీల.

"ఏం సుశీలా ఏమయింది?" అంటూ దగ్గరకు వెళ్ళాడు రామనాధం.

"అమ్మా! ఒళ్ళు వేడిగావుందిచూడవే' అంటూ స్కూలునుంచి వచ్చింది పాప. చూద్దును గదా ఒళ్లు కాలిపోతోంది. వెంటనే డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళాను. ఆయన మందులు రాసిచ్చారు" అంటూ చీటీ అందించింది సుశీల.

"అలాగా! కంగారుపడకు. ఇప్పుడే వెళ్ళి మందులు తీసుకువస్తాను" అంటూ అలాగే బయలుదేరాడు రామనాధం.

అలా అంటూ బయలుదేరాడే గానీ డబ్బులులేవు కాబట్టే ఇప్పుడు తను ఆఫీసునుంచి నడిచివచ్చాడనే పచ్చినిజం ముందు నిలబడింది.

డబ్బులు లేవు. ఎలాగ మందులు కొనడం? ఎవరిదగ్గర మాత్రం ఈ సమ యంలో డబ్బు వుంటుంది గనుక! మళ్లా ఆ మార్వాడీదగ్గరకే వెళ్ళాలి. తప్పదు. భయంకరమైన వడ్డీ అయినా ఏం చేస్తాం. డబ్బు లేకపోతే, మందులు కొనలేక పోతే... ఇంకేమయినా ఉందా? పాప

జబ్బు ఎలా నయమవుతుంది? తప్పదు... ఏదోలా మళ్ళా అతనినే అడగాలి.

అనుకున్నట్లుగానే విధిలేక అతని కాళ్ళుకూడా మెల్లిగా, బరువుగా మార్వాడీ వీధిదగ్గరకు తీసికెళ్ళాయి. ఆ కొట్టులోకే వెళ్ళాడు.

"నమస్తే సేట్జీ!"

"నమస్తే జీ! రండి! చెప్పండి" అంటూ కుర్చీ చూపించాడు మార్వాడీ.

"ఇంకొంచెం డబ్బు కావాలండీ" అన్నాడు రామనాథం.

"అలాగే! తప్పకుండా తీసుకోండి. ఎంత కావాలి? ఏం తెచ్చారు?"

"యింకొక యిరవై రూపాయలు కావాలండీ. ఆ వాచీమీదే యివ్వండి."

అలా యివ్వడానికి వీల్లేదని ముందు అన్నా మళ్ళా మళ్ళా అడిగించుకుని సరే యిస్తానన్నాడు సేట్జీ.

ఇంతకుముందు ఏభై రూపాయల రసీదు చింపేసి మొత్తం 70 రూపాయలకు రసీదు రాయించుకున్నాడు.

మెడలో బంగారం గొలుసు సవరించుకుంటూ పెట్టెతీసి పదకొండు రూపాయల ఇరవై అయిదు పైసలు ఇచ్చాడు రామనాథానికి.

"ఏమిటిది సేట్జీ! మీరు లెక్కలుగాని మరచిపోలేదు కదా!....." అంటూ ఏ అనబోతే,

"ఇలా వినండి..." అంటూ ప్రా భించాడు. "70 రూపాయలకి వడ్డీ 8- అది తీసేస్తే మీకు యివ్వవలసి 61-25. అయితే ముందు మీరు తీసుకున్న 50 రూపాయల రసీదు చింపేశాను. కాబ అందులో 50 రూపాయలు తీసెయ్యం 11-25 సరిపోయింది కదా" అన్నా మరోసారి తెల్లగా నవ్వుతూ.

చిరునవ్వుని, మార్వాడీ మరచిపోయి బరువెక్కినగుండె గులో అడుగు వేసుకుంటూ షాపుకి బయలుదేరాడు రామనా

* *

ఆ రాత్రి రామనాథానికి మైన కల వచ్చింది. ఎక్కడ లేకుండా భూమినిండా తెల్లని దానిమీద చాలాచోట్ల తెల్లని మెడమీద పసుపువచ్చని గొ ంటి చారలు. అందులో ఒక న నకేసి చూసింది అంతే, అది తనవి కుండానే తనలోని రక్తాన్ని కుంటోంది, తెల్లగా. తెల్లతెల్లగా నవ్వుతూనే తన రక్తాన్ని త్రాగుతోంది...*

(యువ, మార్చి '71)

Printed and Published by A. Chandra Sekar Rao at 5-9-88 Public Garden Road Hyderabad, for YUVA Publications and Printed at Dolton Press, Public Garden Road, Hyderabad-500 001. Editor A. SUDHAKARA RAO